న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
ఆదిలాబాద్
మంగళవారం | 14 అక్టోబర్ | 2025 | పేజీలు - 02

## దినసరి ఉద్యోగులకు సమస్యలు పరిష్కరించాలని మాజీ జెడ్పి జిల్లా చైర్మన్ జనార్ధన్ రాథోడ్.





అక్టోబర్ 13 న్యూస్ 9: దినసరి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడంతో వారికి సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మద్దతు తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినసరి ఉద్యోగులు చాలీచాలని వేత్తనాలతో సతమతమవుతు. వాళ్ల కుటుంబం పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవో నెంబర్ 64ను రద్దు చేసి దినసరి ఉద్యోగుల జీతాలు పెంచాలి దానితోపాటు పెండింగ్ ఉన్న 7 నెలలవేత్తనలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరామ్ నాయక్. ఆడే సురేష్. యశ్వంతరావు. మహేందర్. సిఐటియు నాయకులు తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ గణిత ఫోరంవ్తి ఎం ఫ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ డి ఆర్ పి లకు సన్మానం.



ఉట్నూర్ న్యూస్ 9 అక్టోబర్ 13: స్థానిక కేబి కాంప్లెక్స్ బిఎడ్ కాలేజ్ ఉట్నూరు యందు గణిత ఉపాధ్యాయులకు మూడు రోజుల " డిజిటల్ బోధన" ట్రైనింగ్ లో భాగంగా చివరి రోజు, ట్రైనింగ్ ఇచ్చిన ముగ్గురు డిఆర్పీలు బండి శుభాష్, జాధవ్ నిరూప్ కుమార్, జాధవ్ సంతోష్ లను తెలంగాణ గణిత ఫోరం ఉట్నూర్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యలో సాంకేతికను జోడించే విధానాలు మరియు వివిధ రకాల యంత్రాలు పనిచేసే విధానాల గురించి క్లుప్తంగా నేర్పడం జరిగింది. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నిర్మల్ జిల్లా విద్యార్థి డా. వినోద్ కుమార్ రాథోడ్‌కి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్.

హైదరాబాద్/నిర్మల్, అక్టోబర్13.10.2025 న్యూస్ 9: నిర్మల్ జిల్లా కద్దెం మండలం గంగాపూర్ (కొత్రతండా) గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి డా. వినోద్ కుమార్ రాథోడ్ కృషి, పట్టుదలతో ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ నుంచి పీహెచ్.డి పట్టా అందుకున్నారు. శాస్త్రీయ వినూత్నతకు ప్రతీకగా నిలిచిన ఆయన పరిశోధన, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ వేదికలపై కూడా గుర్తింపు తెచ్చింది. నారాయణ రాథోడ్ – సేవంత బాయి దంపతుల కుమారుడైన డా. రాథోడ్, చిన్నప్పటి నుంచే విద్యపై ఆసక్తి చూపారు. గ్రామీణ నేపథ్యం, గిరిజన సమాజానికి చెందిన పరిమిత అవకాశాలు ఆయన అడుగులు వెనక్కి తిప్పలేకపోయాయి. కష్టపడి చదివి, ఇంజనీరింగ్‌లో ఉన్నత చదువులు పూర్తి చేసి, పరిశోధన రంగంలో అడుగుపెట్టారు. ప్రొఫెసర్ డి. రూపేష్ కుమార్ మార్గదర్శకత్వంలో, ఆయన "మ్యానుఫాక్చర్ ఆఫ్ HDPE ప్లాస్టో -సాండ్ అగ్రిగేట్ కాంక్రీటు అండ్ ఎక్స్‌పెరిమెంటల్ స్టడీ ఆన్ స్ట్రెంగ్త్, డ్యూరబిలిటీ అండ్ మైక్రోస్ట్రక్చర్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అధ్యయనం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగించి HDPE ప్లాస్టో-సాండ్ అగ్రిగేట్ కాంక్రీటు తయారు చేసే సరికొత్త సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు నిర్మాణరంగానికి సుస్థిర పరిష్కారంగా నిలుస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. డా. రాథోడ్ పరిశోధన ఆధారంగా ఇప్పటివరకు 11 అంతర్జాతీయ, 5 జాతీయ పత్రికల్లో వ్యాసాలు ప్రచురించబడ్డాయి. అదనంగా 5 పేటెంట్లు కూడా నమోదు చేశారు. ఆయన కృషి అనేక అవార్డులతో ఘనత సాధించింది. అందులో థిసిస్180 విజేతగా IIT బాంబే (2024 & 2025), బెస్ట్ పేపర్ ప్రెజెంటేషన్ అవార్డు IFERP–మలేషియా (2025), SERB LEO టెక్ ఫెస్ట్–తమిళనాడు (2024)లో బెస్ట్ పేపర్ అవార్డు, ఇన్స్కో బెంగళూరు నుంచి యంగ్ రీసెర్చర్ అవార్డు (2024) ప్రధానమైనవి. ఈ విజయంపై బీఆర్ఎస్ ఖానాపూర్ అధ్యక్షుడు భూక్య జాన్సన్ నాయక్ అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "డా. వినోద్ కుమార్ రాథోడ్ సాధన మా జిల్లాకు గర్వకారణం. ఆయన



విజయం గిరిజన యువతకు ఆదర్శం" అన్నారు. తన ప్రయాణంపై స్పందించిన డా. రాథోడ్ మాట్లాడుతూ, "నా తల్లిదండ్రులు, నా భార్య, నా సోదరుడు విజయ్ రాథోడ్ ఇచ్చిన మద్దతు లేకుండా ఈ స్థాయికి చేరుకోలేను. నా పరిశోధన సుస్థిర నిర్మాణానికి దోహదపడాలని, గ్రామీణ–గిరిజన విద్యార్థులు ఉన్నత విద్య వైపు మరింతగా అడుగులు వేయాలని కోరుకుంటున్నాను" అన్నారు. డా. వినోద్ కుమార్ రాథోడ్ విజయగాథ కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, గిరిజన సమాజానికి స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది.

## ఉపాధ్యాయుడు బడికి డుమ్మా.

- పది అయినా తెరుచుకొని గిరిజన పాఠశాల.
- పాఠశాల వద్ద విద్యార్థులు సారు కోసం ఎదురుచూపు,



కొమరం భీం ఆసిఫాబాద్ న్యూస్ 9 అక్టోబర్ 13: కుమురం భీం ఆసిఫాబాద్ మండలం బానర్ గుంది TWPS గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పది అయినా రాకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది, గొల్లెం వేసి ఉంది, విద్యార్థులు సారు రాక కోసం ఎదురుచూపులు ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థులు రోడ్లపై ఉన్నారు, గతంలో ఈ పాఠశాలపై ఫిర్యాదు చేసినప్పటికీ పాఠశాల ఉపాధ్యాయుడు వైఖరి మార్చుకోవడం లేదు, ఎస్ ఆర్ పి తనిఖీలు చేయడం లేదు, మండలంలో ఇష్ట రాజ్యాంగ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాల్పించకుండా డుమ్మాలు కొడుతున్నారు,వారిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము, బానర్ గొంది పాఠశాల ఉపాధ్యాయుడు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా డుమ్మా కొడుతున్నారూ దీనితో గిరిజన విద్యార్థులు విద్యకుదూరం కావాల్సి వస్తుంది, లక్షల జీతాలు తీసుకుంటూ గిరిజన విద్యార్థులకు విద్యని దూరం చేస్తున్నారు,బానర్ గొంది పాఠశాల తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నాము. అదేవిధంగా జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించాలని సమయపాలన పాటించని మరియు డుమ్మాలు కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుర్గం నిఖిల్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గం గట్టిగా ఉంటేనే స్థానిక సంస్థలు కైవసం చేసుకోగలం

**- కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్.**




అక్టోబర్ 13 న్యూస్ 9: కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని రోజ్‌గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేషం లో AICC పరిశీలుకులు డాక్టర్ అనిల్ కుమార్ గారు PCC పరిశిలకులు పులి అనిల్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు జిల్లా కార్యవర్గం సరిగ్గా లేక గత MLA ఎన్నికల్లో సరైన సమన్వయం ఓటమిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు కానీ స్థానిక ఎంపీటీసీ జెడ్‌పీటీసీ ఎన్నికల్లో ఆ పొరపాటు మళ్ళీ పునరావతం కాకుండా తక్షణ చర్యలు తీసుకుంటూ జిల్లా కమిటీ ఎన్నిక జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని సీట్లను కైవసం చేసుకునేలా మనం ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలధి అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా MLC గౌ. శ్రీ. దండే విఠల్ గారు Dcc విశ్వప్రసాద్ గారు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫాబాద్ జిల్లా పార్టీ సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి. - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా.



ఉట్నూర్ న్యూస్ అక్టోబర్ 13: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల మండలం మందమర్రి గ్రామానికి చెందిన అమృత తనకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన సునీల్ తనకు ఎంబిబిఎస్ చదువుల కొరకు ఫీజు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన సవర్ణ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జి సమర్పించారు. గాదిగూడ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన ఆత్రం సునీబాయి తనకి సోలార్ యూనిట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ నెల 17వ తేదీ నుండి గుడి రేవులో గల ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ పద్మల్ పూరి కాకో ఏత్మా సార్ ఆలయం ప్రాంగణంలో జరగనున్న గుస్సాడీ, దండారి, దర్బార్ ఉత్సవాలు సంబంధించిన గోడ ప్రతులు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.